


# అదృష్టవంతులు

పెనుమర్తి కామేశ్వరరావు

★

లా కాలేజీ దూరమని చూడక విశ్వనాథం తిరువళిక్కేణిలో బెల్సురోడ్డుకు దగ్గరగా ఒక మేడలో ఒక పెద్దగది ఇరవై రూపాయిలకు అద్దెకు తీసుకున్నాడు. సముద్రతీరానికి దగ్గరగా వుంటే ప్రతి సాయంత్రం షికారు పోవడానికి వీలుగా వుంటుందనీ, తమ కాలేజీలోనే గాక ప్రెసిడెన్సీ కాలేజీలోకూడా పార్వతికి తగిన వరుడ్ని విచారించాలనీ విశ్వనాథం సంకల్పం! మొదట గదిలో తానొక్కడే ప్రవేశించి, తన కాలేజీలో తనకు నచ్చినవాడిని తన రూములో చేర్చుకుందామని నిశ్చయించుకున్నాడు!

ఒక వారంరోజులు విశ్వనాథం లా కాలేజీ యఫ్. యల్. విద్యార్థుల్ని, బి. ఎల్. విద్యార్థుల్నీ పరకాయించి ప్రతీ ఒక్కడ్నీ ఎగాదిగా చూడసాగాడు ఆశ్చర్యకరంగా! కొందరతని దృష్టితీక్ష్ణతకు తట్టుకోలేకపోయారు!

'నన్నెందుకలా పరీక్షగా చూస్తున్నారు?' అన్నాడొక విద్యార్థి.

'ఏమీ లేదు. నాకో రూమ్మేటు కావాలి! ఎవరిని తీసుకుందామా అని ఆలోచిస్తున్నాను. మీరెక్కడ వుంటున్నారు?' అన్నాడు విశ్వనాథం.

"నేను ఎస్ప్లనేడుహోటల్లో వుంటున్నాను."

"మీకు వివాహం అయిందా! మీ రాస్తిపరులేనా?"

"ఎందుకలా అడుగుతున్నారు? నాకు పెళ్లి చేస్తారా?"

"అది కాదండీ! నాకు పెళ్ళికాలేదు. నా రూంమేటుకూడా పెళ్ళికానివాడైతే మంచిదని నా వుద్దేశ్యం! మీరు బ్రాహ్మలేనా?"

"ఆఁ. మీరెవరు? మీకు ఆస్తి వుందా? మీరెక్కడ వుంటున్నారు?"

"మేము బ్రాహ్మలం. వేగినాటి శాఖ మాది. మాకు చాలా ఆస్తి వుంది! నేను ట్రిప్లికేన్లో బెల్సు రోడ్డుకు సమీపంలో వుంటున్నాను."

"మాది వెలనాటి శాఖ! మా నాన్నగారు సబ్ జడ్జి!"

"మీకు హోటల్లోకంటే నా గదిలో చాలా హాయిగా వుంటుంది. మీరు బి. యెల్. చదువుతున్నారా? మీకు పెళ్ళయిందా?"

"నాకు పెళ్ళయింది! నాకు హోటల్లోనే బాగుంటుంది! సెలవు."

విశ్వనాథం యీ విధంగా యెందరితోనో మాట్లాడాడు! కాని అతనికి నచ్చినవాడొకడూ కనిపించలేదు. ఆస్తి, చదువూ, అందం వున్నవాడంతవరకూ పెళ్ళికాకుండా వున్నది తానొక్కడే ననిపించింది. అతననేకమంది నిలా ప్రశ్నించడం వలన కొందరు విద్యార్థులతన్ని గురించి ఎగతాళిగా మాట్లాడుకోనడం ప్రారంభించారు! పార్వతికి మగడ్ని తప్పక కుదురుస్తానని తాను తల్లిదండ్రులకు వాగ్దానంచేశాడు! పెళ్ళిళ్ళ పేరయ్యవలె తాను కాలేజీవిద్యార్థుల యెదుట అల్లరికాకూడదని నిశ్చయించుకున్నాడు! ఎనిమిదేండ్లబట్టి పత్రికాప్రకటనలు చేసినా కుదరని వరుడు, ఎనిమిది రోజులలో ఎలా కుదురుతాడని మనసు సమాధానపరుచుకున్నాడు! తాను ప్రశ్నించిన విద్యార్థులు కొందరు తనతో పెళ్ళయిందని అబద్ధమాడారని అతనికి అనుమానంకూడా కలిగింది.

౨

విశ్వనాథం చాలా పట్టుదల కలవాడు! కని, ఆదివారాలు సెలవులలో అతను లా కాలేజీ హాస్టలుకుపోయి విద్యార్థులు కొందరిని పరిచయం చేసుకొన్నాడు. విద్యార్థులు తమ గదులలో నున్నప్పుడు చొక్కాలూడదీసుకొనియుండడం వల్ల వారి మెడలోనున్న జందెములబట్టి వారు బ్రహ్మచారులో వివాహితులో ఊహించేవాడు! అను

# ఆనందవాణి

12, తంబుచెట్టి వీధి, మదరాసు-1

★

[ప్రచురణ : ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటేజవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు.


మౌనంగావున్నవాడ్ని వెంటబెట్టుకుని సినిమాకి వెళ్ళి, అతని ఖర్చు తానే భరించి, అతనికి డ్రింకు లిప్పించి, అతని ఆట్టుపుట్టానమాళ్లు కనుక్కొనేవాడు! కాని ఒక్కడితోకూడా తాను పెళ్ళికొడుకుల్ని విచారిస్తున్నట్లు బయటపెట్టలేదు. తనకు రూంమేటు కావాలని తప్ప మరేమీ చెప్పడు!

ఈవిధంగా విశ్వనాథం మూడు మాసాలు తంటాలుపడ్డాడు! చివరికతనికి మోహనరావని ఒక విద్యార్థి, అవివాహితుడు, ఆస్తిపరుడు, చూపరి, ఆరోగ్యవంతుడు, రూంమేటుగా దొరికాడు! మోహనరావు ప్రెసిడెన్సీ కాలేజిలో బి. యే. చదువుతున్నాడు! అతనికి మద్రాసులో ఎక్కడా గది దొరక్క ఎస్ప్లనేడ్ హోటల్లో ఉంటున్నాడు. విశ్వనాథంచేత ప్రశ్నింపబడిన విద్యార్థి మోహనరావుకు ట్రిప్లికేన్‌లో బెల్సురోడ్డు దగ్గర ఒకతని గదిలో చేరడానికి అవకాశంవుందని చెప్పి మోహనరావుకు విశ్వనాథంకు పరిచయంచేశాడు!

మోహనరావుది అమలాపురం, వైదికులు. కాని, వేగినాటి శాఖకాదు, వెలనాడూ కాదు. మురికినాటిశాఖ! తండ్రి పెద్ద ఆస్తిపరుడు. ఇద్దరే అన్నదమ్ములు! అక్కచెల్లెళ్లు లేరు! చాలా తెలివిగలవాడు!

విశ్వనాథం మోహనరావు కలిసి మెలిసి, అనుకూలంగా వుంటున్నారు! ఇద్దరికీ మనస్సులు కూడా కలిసినయి! ఉదయం కాఫీహోటలుకు వెళ్ళినప్పుడు, డబ్బుచెల్లించే సందర్భంలో ఒకరికంటే మరొకరు ముందుకు వచ్చి పంతాలుపోయేవారు! సినిమాలకు వెళ్ళినా అంతే...!

ఒకనాటిరాత్రి వారిద్దరూ చదివిచదివి వెన్నెల రాత్రి కావడంవలన ఆరుబైట కూచుని వివాహాల గురించి వాదించడం ప్రారంభించారు!

మోహ : ఏమండీ! మన పూర్వుల పద్ధతి ప్రకారం వివాహమాడడం మంచిదంటారా లేక నేటి స్వయంవరపద్ధతి మంచిదంటారా?

విశ్వ : నేటిపద్ధతి పూర్వపు పద్ధతికంటే మంచిది! పూర్వం పెళ్లిళ్లు కాబోయే భార్యాభర్తల అంగీకారం లేకుండానే జరిగేవి! మంచి చెడ్డలు తల్లిదండ్రులే విచారించేవారు! ఆ రోజులలో అదే నాగరికత! మీరింతవరకూ పెళ్లి చేసుకొనకపోవడానికి కారణమేమిటి? మీకు ముప్ఫయియేళ్ళు లేవూ!

మో: ఇరవై ఎనిమిది. నా చదువు పూర్తి కాకముందే నే పెళ్ళిచేసుకోదలచలేదు. మీకూ పెళ్ళి కాలేదు గనుక, మనమిద్దరం ఒక నావలోనే ప్రయాణిస్తున్నాం. నాకు మీరు బాగా నచ్చారు!

విశ్వనాథానికీమాటలు వినగానే లోపల ఒక అనుమానం బయలుదేరింది! మోహనరావు కూడా పెళ్ళికొడుకులకోసం వెతుకుతున్నాడేమో ననిపించింది.

విశ్వ: నాకు మీరు బాగా నచ్చారు. నేను మూడు మాసాలు గాలించాను మద్రాసంతా. బ్రహ్మచారిగా వున్నవాడ్ని గదిలో చేర్చుకొనడానికి! చివరికి నా అదృష్టం పండి మీరు దొరికారు! మన స్నేహం చిరకాలం వర్ధిల్లుతుంది! బహుశా మీరు విద్యాధికురాలైన స్త్రీని వివాహమాడతారనుకుంటాను.

మో: చదువుకున్న స్త్రీ సంసారసౌఖ్య మివ్వలేదని అనుమానిస్తున్నాను.

విశ్వ: అది పొరపాటు. చదువు లేని పల్లెటూరిదాన్ని వివాహమాడటమంటే యమలోకమే! నేను చదువుకున్నదానినే పెళ్ళాడదలుస్తున్నాను!

మో: మీకెప్పుడే వివాహమా?

విశ్వ: అవునండీ! మొదటి యౌవనంలో వుండే సౌఖ్యం తరువాత యెందుకుంటుందీ? మీరీపాటికి వివాహమాడే వుండాలిసింది!

## 3

ఆరోజు సెలవు కావడంవలన మిత్రులిద్దరూ ఇంటిపద్దనే వున్నారు.

మో: మన స్నేహానికి నిదర్శనంగా మనిద్దరం కలసి ఇవాళ ఫోటో తీయించుకుందాం మౌంటు రోడ్డు స్టుడియోలో!

విశ్వ: మీరు నాకంటె వయస్సులో పెద్దవారు. చక్కగా ఆంగ్లసాహిత్యం చదివారు! మంచి పాండిత్యం, విజ్ఞానం కలవారు! మీమాట నే జవదాటలేను!

మో: నే పెద్దవాడ్నే! కాని ఇంకా బి.యే. మొదటి సంవత్సరంలోనే యుంటిని. మీరేమో నాకంటే ఎనిమిదేళ్లు చిన్నఅయివుండీ, యఫ్. యల్. చదువుతున్నారు.

విశ్వ: ఏంలాభం? నాకు మీకున్నంత విజ్ఞానంగాని, ప్రపంచానుభవంగాని లేదు. నే నింతవరకు అనటోల్ ఫ్రాంసు, ఇబ్సన్, బెర్నార్డుషా, డాస్టావిస్కీ రచనలు చదవలేదు. మీరేమో అన్నీ చదివినవారు. ఒక సాహిత్యవిషయములోనేగాక మీరు అరిస్టోటిల్, రూసో వంటి రాజకీయ విజ్ఞానుల్ని కూడా అర్థంచేసుకున్నారు. మీతో మాట్లాడుతుంటే నాకెన్నో క్రొత్త విషయాలు తెలుస్తున్నాయి! మీరు కమ్యూనిస్టు వ్యతిరేకిగా నున్నప్పటికీ, డిమిట్రాఫ్, రాలీఫాక్సు, జాన్ స్ట్రాచీ పుస్తకాలు బాగా చదివి అర్థంచేసుకుని చక్కగా మాట్లాడుతారు! నిజంగా మీతో పరిచయం కలగడం నా అదృష్టం కాక మరేమిటి?

మో: ఈ పొగడ్తలకేం గాని, ఫోటో తీయించుకుందాం పదండి!

మిత్రులిరువురు ఫోటో తీయించుకొనడానికి చక్కగా టాయిలెట్ చేసికొని, సూట్లు ధరించి మౌంటురోడ్డుకు బయలుదేరి వెళ్ళి ఫోటో తీయించుకున్నారు! డజన్ కాపీలకు ముందే డబ్బు చెల్లించారు.

విశ్వ: ఇన్ని కాపీలు మనకెందుకు?

మో: మనకెందుకేమిటి? మనం బ్రహ్మచారులం! ఈ ఫోటోలు యెంతమందికి మనం బహూకరించాలో మనకేం తెలుసుంది!

విశ్వ: అవును. ముందో కాపీ మా నాన్నకు పంపుతాను నేను.

మో: నేనూ అదే చేస్తాను. మా నాన్న చాలా సంతోషిస్తాడు.

విశ్వ: మా అమ్మ దిగులులేకుండా వుంటుంది!

మో: మీ అమ్మకు దిగులేముంది? నీకు పెళ్లి కాలేదనా?

విశ్వ: మద్రాసులో నేను ఒంటరిగా ఏం యిబ్బంది పడుతున్నానో అని మా అమ్మకు దిగులుగా వుంటుంది! నేనొక్కడ్నే కొడుకుని!

మో: మా అమ్మా అంతే! పూర్వకాలంవాళ్లు స్వగ్రామం వదలి వెళ్ళినవాళ్లు కారు!

విశ్వ: మా నాన్న ఇంగ్లండు వెళ్లి బారిష్టరు పాసయినవాడు! ఆయనంతా ఆంగ్ల నాగరికతను ప్రేమిస్తాడు! కాని జాతీయవాది!

మో: నేనూ జాతీయవాదినే! నా నాన్న జైలుకు వెళ్ళిన గాంధీగారి శిష్యుడు!

విశ్వ: గాంధీగారు నాకు సరిగా అర్థంకాలేదు.

మో: మీ కాయన్ని అర్థం చేసుకొనడానికి వయస్సు చాలదు. మీకు ఇరవైయైదు వత్సరాలు వచ్చింతరవాత మహాత్ముడర్థమవుతాడు!

---

విశ్వ: కావచ్చు! భారతదేశంలో గొప్ప వైశిష్ట్యం కలిగించాడని నాకు ఆయనంటే గౌరవం! గొప్ప రాజకీయవేత్త!

మో: మీరాయన గురించి ఇంకా కొంత కాలం గడిచినతరువాత యింకోలాగా అర్థం చేసుకోగలరని నాకు గట్టి నమ్మకముంది.

౪

మోహనరావొక్కడూ గదిలో కూచుని గడ్డం చేసుకోడానికి సబ్బు రాసుకొని గడ్డం చేసుకోవడం ప్రారంభించే సమయంలో - సన్నగా-పొడుగ్గా వున్న ఒక స్త్రీ బూట్ల చప్పుడుతో మేడ మెట్లెక్కివచ్చి వాకిలివద్ద నిలబడి-తలవంచుకుని క్షౌరం చేసుకుంటున్న మోహనరావుని చూచి:

'ఏమండీ! మీరేనా మోహనరావుగారూ!' అన్నది.

మోహనరావు తలపెకెత్తి ఆమెను తిలకించి—ఆశ్చర్యంతో ఏమీ తోచక, ఆమె చేతిలో బాగ్, చేతనున్న రిష్టువాచి, కళ్ళజోడు చూచి ఆమె కింగ్లీషుకూడా వచ్చి వుంటుందని 'కమ్ యిన్ ప్లీజ్!' (దయచేసి లోనికి రండి) అన్నాడు. ఆమె లోనికి వెళ్ళి పరిచివున్న ఒక పరుపు మీద కూచున్నది.

ఆ: మీరు చాలా మంచి రసకందాయప్పట్టులో నున్నారల్లే వుంది! జాగ్రత్తగా చేసుకోండి; ఏం తొందరలేదు! తెగుతుందేమో బ్లేడు!

ఆమె మాటలు విననట్లుగా పోజు పెట్టి, ఐదు నిముషాలలో గడ్డం పూర్తిచేసి:

మో: మీరేం పనిమీద వచ్చారో చెప్పడం ప్రారంభిస్తారా? కాఫీ త్రాగుతారా కాస్త?

ఆ: కాఫీ వుందా? యివ్వండి చూద్దాం నిజంగా!

మోహనరావు పనివాడ్ని పిలిచి టిఫిన్-కాఫీ తెప్పించాడు. ఆమె వాటిని స్వీకరించి, అతన్ని నిదానించి చూచి, 'మీరు పంపిన ఫోటో అందింది!' అన్నది.

మో: ఏం ఫోటో? నేను నిన్నెరగకపోతే, నీకు నేను ఫోటో పంపడమేమిటి?

ఆ: మోహనరావుగారు మేరేగా? కాదేమో చెప్పండి! మీ ప్రక్కన మీ స్నేహితుడు కావాలు! ఇంకో కుర్రాడు మీకంటే బాగున్నాడు!

మో: అతనింట్లో లేడు. మీరతనికోసమేగా వచ్చింది?

ఆ: నాన్సెన్స్! మీ కోసం నే వచ్చింది! నాకీ ఫోటో పంపడంలో మీ ఉద్దేశ్యం యేమిటో కనుక్కుందామని వచ్చాను.

మో: ఏదీ ఆ ఫోటో?

ఆమె అతన్ని కొంటెగా కోపం నటిస్తూ చూచి, బాగ్ లోనుంచి ఒక ఫోటోను తీసి మోహనరావు కిచ్చి 'దానికింద చూడండి, మీరేం రాశారో!' అన్నది.

మోహనరావు 'ప్రియమైన పార్వతికి, నీ మోహనరావు' అని చదివి, ఊపిరి బిగబట్టి ఒక క్షణం ఆలోచించి, తమాయించుకుని కెరటాల వలె పొంగివచ్చే నవ్వును, 'ఆ తెలిసింది, ఇదొక తమాషాలో నిషా!' అన్నాడు.

పార్వతి చిరాకుతో అతన్ని సమీపించి అలా నవ్వుతారేం? నేను చాలా సీరియస్ గా అడుగుతున్నాను. మీరెవరో నేను కలలోకూడా ఎరుగను. మీరు నాకీ ఫోటో పంపడానికి కారణమేమిటో చెప్పాలి!' అన్నది.

మో: ఒక పొరబాటు జరిగియుంటుంది. ఆ ఫోటోలో నీకు బాగున్న అబ్బాయి ఈ ఫోటోను నీకు పంపుతూ, పొరపాటున తన పేరుకు బదులు నా పేరు రాశాడు. అతనూ నేనూ ఒకటే హృదయం కలవాళ్ళం. అతన్ని మీరెరిగి యుండడమో, మిమ్మల్ని అతనెరిగియుండడమో నిజమై యుంటుంది. ఇందులో తప్పేముంది? అది నే పంపివున్నా తప్పులేదు, తెలిసిందా?

పా: తప్పులేదూ? ఎందువల్ల?

మో: మగవాళ్ళందరూ అందకత్తెల ఫోటోలు గోడలకు తగిలించుకుని ఆనందిస్తూవుంటారు! అలాగే స్త్రీలుకూడా అందమైన పురుషుల ఫోటోలు చూచి—

పా: చాలు. సంతోషించాను మీ తెలివికి.

మో: నా తెలివికి కాదు. అతని తెలివికి అనండి! అది మర్యాద. అతను వచ్చి మిమ్మల్ని నా కంటే బాగా గౌరవిస్తాడు. ఫోటో పంపాడు కాబట్టి!

పా: మళ్లీ కాఫీకూడా తెప్పిస్తాడు. మీరిద్దరూ బ్రహ్మచారులా? బ్రహ్మచారులే యిటువంటి పనులు చేసేది! వాళ్ళకే ధైర్యం యెక్కువ.

మో: బ్రహ్మచారిణులే యిలా మగవాళ్ళను యెదిరించి పోట్లాడేది!

పార్వతి ఆ మాటలతో వెలవెలపోయి, అతనికి దగ్గరగా చేరి—

పా : నా గౌరవం కాపాడాలి.

మో: నీ గౌరవానికేమి భంగం కలిగిందిప్పుడు?

పా : ఈ ఫొటో చూచి మా నాన్న నన్ను అనుమానించాడు. నేను మిమ్మల్ని ప్రేమించానని, నన్ను మీరు ప్రేమించారనో ? మీరు నాకు వాగ్దాన మివ్వాలి ?

మో : ఏమని ?

పా : పెళ్ళిచేసుకుంటానని, నా పరువు నిలపండి ! ఫొటో పంపితే పంపారు !

మో : నే పంపలేదంటుంటే...! మీరు ఏ కులస్థులు !

పా : బ్రాహ్మలమే !

మో : నే ఒప్పుకుంటే మనిద్దరికీ పెళ్ళి అవుతుందా ?

పా : తప్పకుండా—

మో : అయితే...నీ పరువు కాపాడడంకోసం అంగీకరించాను !

పార్వతి సంతోషంతో 'మై డియర్' అని తన సన్నని చేతులతో అతన్ని చుట్టి ముద్దుపెట్టుకుని, ఎడంగా జరిగి 'క్షమించండి ! పొరపాటున తొందరపడ్డాను !' అన్నది మోహనరావు నిర్లక్ష్యంగా గడియారంలో టైము చూచి—

మో : ఇతనింకా రాలేదేం ? నే కాలేజీకి వెళ్ళాలి. మీ రొక్కరూ గదిలో వుండండి ! అతను వచ్చేవేళయింది !

పా : నాకు భోజనమాట? అతిథిని వదిలిపెట్టిపోవడం మీకు న్యాయమేనా ?

ఇంతలో రామనాథం, విశ్వనాథం మేడ మెట్లెక్కి పైకివచ్చారు.

పా : నాన్నా ! నాన్నా ! మీ అల్లుడు !

విశ్వ: మోహనరావు బావగారూ ! కులాసాగా వున్నారా ?

మో : ఈమె నీ కేమవుతుందీ ! అక్కా, చెల్లెలా ?

విశ్వ : నాకు అక్క, యఫ్.ఏ. పాసయింది ! చక్కగా సంగీతం పాడుతుంది. ఈయన మా నాన్న ! నేను వీళ్ళకోసం రైలువద్దకు వెళ్ళాను. మేము బజారులో పనులు చూసుకుంటుంటే, పార్వతి ఒక్కర్తే బయలుదేరివచ్చింది యిక్కడకు ! పార్వతి చాలా తెలివిగలది !

మోహనరావు స్వప్నంలో సంచరిస్తున్నవా

— తొందరపడకు! —



"మీలాగ ప్రధానపాత్రలు ధరించే అదృష్టం నాకెప్పుడు పడుతుందోగాని...ఈ పళ్లేలు మోసీ నా చేతులు నొప్పులైపోతున్నాయి. ఈ దాసీ వేషాలు వేసూ ఇంకెంతకాలం యిలా నలిగి పోవాలో? స్స..."

"తొందరపడకు! ఇలాగే పళ్లేలు మోస్తూ మోస్తూ నీవు నలిగినలిగి నాలుగుకాలాలు చూసి నా అంత పెద్దదాన వయ్యేసరికి నీవూ ఓ కథానాయిక పాత్రలు ధరించే తారవైపోతావు... ఫర్వాలేదులే !"

---

డిలాగున రామనాథానికి నమస్కరించాడు. రామనాథం తిరిగి మోహనరావుకు నమస్కరించాడు.

పా : నాకు టిఫిన్, కాఫీ తెప్పించారు. ఆయన కిప్పుడు మనం తెప్పించి యివ్వాలి.

విశ్వనాథం పనివాడ్ని పంపించి అందరకూ కాఫీ తెప్పించాడు. అందరూ కాఫీ త్రాగి, మాట్లాడుకుంటూ కూచున్నారు.

మోహనరావు విశ్వనాథాన్ని బయటికి పిలుచుక వెళ్ళి, 'నువ్వు భలే గమ్మత్తు చేశావు. నీ కెల్లప్పుడూ కృతజ్ఞుడిని' అన్నాడు.

వి : మన స్నేహం చిరకాలం వర్ధిల్లాలంటే ఇంతకంటే మంచిపని యేముంది చెప్పండి ? మన ఫొటోను మీ అనుమతి లేకుండా మీరు పంపినట్లుగా పార్వతికి పంపించాను. మీ కపకారం చేశానా ?

మో : నా కుపకారం చేశావు ! టాక్సీ పిలిపించండి ! ఉడ్‌లాండ్‌కు వెళ్ళి భోజనం చేద్దాం! ఇవాళ కాలేజీకి వెళ్ళడం అసంభవం !

విశ్వ : మా నాన్నగారూ నేను వనూ ఉడ్‌లాండ్స్‌లో ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసే యిక్కడకు వచ్చాను. మీరు బయలుదేరండి, వెళదాం.

౨౮

రామనాథం గుండె బరువు తీరినట్లుగా ఉల్లాసంగా వున్నాడు! చిన్న కారులో వెనక సీటులో, ఆయన, పార్వతి, మోహనరావు కూచున్నారు. ముందు డ్రైవరు, ప్రక్కన విశ్వనాథం కూచున్నాడు. పదకొండు గంటలకు నలుగురు ఉడ్‌లాండ్సుకు చేరుకున్నారు. రామనాథం ఒక గదిలో అంతకుముందే తన సామాన్లుంచి తాళం వేసుకువచ్చాడు. నలుగురూ ఆ గదిలో ప్రవేశించి ముచ్చటించ నారంభించారు. రామనాథం మోహనరావు విజ్ఞానాన్ని పరిశీలిస్తున్నాడు.

మో : ఇంగ్లీషు బాగా చదువుకున్నవాళ్లు మహాపురుషుల రచనలు చదవకుండా అంతా తెలుసుకున్నవాళ్ళల్లే నటించడం మంచిది కాదు. బెర్నార్డుషా, ఇబ్సన్, అనటోల్ ఫ్రాంసు, టాల్‌స్టాయ్, టాగూరు మొదలైన మహానుభావుల రచనలు చదివితేగాని విజ్ఞానవంతులు కాలేరు.

రా : మా వాడిచేత చదివిస్తాను. నే నింగ్లండులో నున్నప్పుడు బెర్నార్డుషాను చూచాను. ఆయనే నాటకాలు ప్రదర్శనశాలల్లో చూచి ఆనందించాను. మాన్ అండ్ సూపర్ మాన్, పిగ్‌మాలియన్, మేజర్ బర్బరా నాటకాలు ప్రదర్శింపబడినప్పుడు వెళ్ళి చూచాను.

మో : ఆహా! నిజంగా మీ రదృష్టవంతులు. మీ దర్శనం కలగడం నాకు మరీ ఆనందంగా వుంది.

పత్రిక చూస్తున్నాడు రామనాథం! విజ్ఞాన విషయాలు వదిలేసి, ప్రకృత వివాహ విషయ ప్రస్తావనకు దిగాడు.

రామ : పెళ్లికి మీ తల్లిదండ్రులు అనుమతి తీసుకోవాలా మీరు ?

మోహ : పెళ్ళి ఖాయమే! నేను అంగీకరిస్తే నా తల్లిదండ్రు లంగీకరించినట్లే. నా పెళ్ళిగురించి వాళ్లు అధికారాన్ని నాకే ఒదిలారు.

రామ : ఈ రోజుల్లో అదే మంచిది. మా పార్వతికికూడా నేను అలాగే అధికారాన్ని యిచ్చివున్నాను.

మోహ : ఇప్పుడు సంఘంలో స్త్రీ పురుషుల్ని అనేక సమస్య లెదుర్కొంటున్నాయి. పెళ్ళి చేసుకోబోయే ముందున్న ఉల్లాసం, విశ్వాసం తరవాత కనిపించడంలేదు అసంతృప్తి అధికమై పోతున్నది. ఒకరినొకరు వివాహామాడే ముందు చక్కగా అర్థం చేసుకుని పెళ్ళాడడం మంచిది. తరువాత ఆశాభంగం వుండదు. పొరబడినట్లు విచారపడ నవసరముండదు.

రామ : నాకీ సందర్భంలో ఇంగ్లీషు నాగరికత బాగా వచ్చింది. అదృష్టం సరిగా వుంటే, మన జీవితాలు ప్రశాంతంగా గడిచిపోవడంలో ఆశ్చర్యం లేదు.

పన్నెండుగంటల కల్లా తీపిపిండివంటలతో, రకరకాల కూరలతో, భోజనంచేశారు నలుగురూ! మధ్యాహ్నం రెండుగంటలకు రామనాథం, విశ్వనాథం బజారుకు బయలుదేరారు. కాబోయే వధూవరులకు ఒకరినొకరు అర్థంచేసుకోవడానికి కొంత అవకాశం కల్పించి...

మో : పార్వతీ! నీ వింత చిక్కిపోవడానికి కారణం, పెళ్ళిదిగులేనా ?

పార్వ : దిగు లెందుకు, చదువుకున్న ఆడుదానికి!

మో : అవును. గ్రంథపఠనంతో కావలసినంత కాలక్షేపం జరుగుతుంది.

పా : మా అమ్మని మీరు చూడలేదు. చాలా అందంగా వుంటుంది. నేనూ, మన పెళ్లి అయిన తరవాత అలాగున నే వుంటాను. మన మీ సాయంత్రమే ప్రయాణం మా వూరు. మాది పెద్దమేడ. చాలా ఆస్తి వుంది మాకు. మా నాన్నకు నే నొక్కర్తినే కూతుర్ని. మీ రుద్యోగం చేయక పోయినా ఫరవాలేదు. హాయిగా మీరింకా సాహిత్యంలో కృషిచేసి గొప్పవారు కావచ్చు.

మో : నే నిప్పుడు గొప్పవాడ్ని కాలేదనా?

పా : అది కాదు. మీ భవిష్యత్తుగురించి...!

మో : మాకూ చాలా ఆస్తివుంది, మేడలున్నయి. తెలిసిందా ?

పార్వతి ఆ మాటలకు సంతోషం పట్టలేక బలహీనంగా వున్న తన శరీరాన్ని అతని శరీరంతో కలిపి, ముద్దుపెట్టుకుని 'మనం అదృష్టవంతులం!' అన్నది. 'అవును! అదృష్టవంతులం మనం!' అన్నాడు మోహనరావు.

ఆ సాయంత్రం మెయిలులో బయలుదేరి నలుగురూ ఏలూరు వెళ్ళారు.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras.
and published by V. KALIDAS, at 13 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors : Audra Seshagiri Rao, B.A., Mudda Viswanadham